# ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు 2023 (ఆగస్టు01-07)

# ఉద్యోగస్థులైన తల్లి దండ్రులు

## తమ పిల్లలకు తల్లిపాలు కొనసాగించేందుకు సహకరిద్దాం:

bpni
putting child nutrition at the forefront of social change

### ఈ సం॥ తల్లిపాల వారోత్సవాల లక్ష్యాలు :

- ఆరోగ్య కేంద్రాలు మరియు పని ప్రదేశాలలోని మహిళా ఉద్యోగినులకు మద్దతుకై దేశ వ్యాప్తంగా విస్తృత అవగాహనా చర్యలు
- ప్రసూతి అర్హతలు మరియు ఇతర సహాయక చర్యల సమాచారాన్ని తెలియపరచడం.
- ఈ దిశగా, ప్రస్తుతం వున్నటువంటి ఉద్యోగినులను ప్రోత్సహించే కార్యక్రమాలను బలోపేతం చేయడం.



# ఉపోద్ఘాతం

తల్లిపాలు ఇవ్వడం అన్నది తల్లిబిడ్డల ఇద్దరి హక్కు. మనదేశంలో ఉద్యోగినులైన తల్లులు ఉద్యోగంచేసుకుంటూ తమ పిల్లలకు తల్లిపాలు కొనసాగించడం ఒక సవాలుగా ఉంటోంది. గృహిణిగా మరియు ఉద్యోగినిగా జంటకార్యక్రమాలను సమతుల్యం చేసుకుంటూ పోవటం ఒక యుద్ధ ప్రక్రియ అవుతోంది. ఈ సంవత్సరం వారోత్సవాలలో ప్రధానంగా ప్రసూతి ప్రయోజనాలపై చర్చింపబడుతుంది.

**"ఉద్యోగస్థులైన తల్లిదండ్రులు - తమ పిల్లలకు తల్లిపాలు కొనసాగించేందుకు సహకరించడం" ఈ సంవత్సరం వారోత్సవాల సందేశం:** తల్లిపాల సంస్కృతి పరిరక్షణకు ప్రస్తుతం మన దేశంలో వున్న ప్రభుత్వ విధానాలు సంబంధిత కార్యక్రమాలను వివరిస్తూ వాటిని మరింత చక్కగా అమలుకు తీసుకురావడానికి ప్రభుత్వం మరియు పౌరసమాజం తీసుకోవాల్సిన చర్యల గురించి విపులంగా వివరించడం జరుగుతోంది.

# నేపథ్యం:

పిల్లలు ఆరోగ్యవంతులుగా పెరిగి అభివృద్ధిచెందడానికి ప్రపంచ ఆరోగ్య సంస్థ, యూనిసెఫ్ & కేంద్రఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖల వారు

**i).** బిడ్డపుట్టిన మొదటి గంటలోనే తల్లిపాలు ప్రారంభించడం

**ii)** మొదటి ఆరు నెలల వయస్సు వరకు తల్లిపాలు మాత్రమే ఇప్పించడం

**iii)** ఆరు నెలల మీదట అనువైన కుటుంబ ఆహారం అదనముగా ప్రారంభించడం

**iv)** తల్లిపాలు రెండు సంవత్సరముల వయస్సు వరకు (లేదా) వీలైనంత ఎక్కువ కాలం ఇప్పించడం

సరి అయిన పోషణవిధానములుగా సిఫార్సు చేస్తున్నారు.

ఈ పోషణవిధానం వలన పిల్లలలో పోషకాహార లోపం, అధిక బరువు, స్థూలకాయం మరియు ఆహార సంబంధిత అసాంక్రమిక జబ్బులైన చెక్కెర వ్యాధి, గుండెజబ్బులు, క్యాన్సర్ జబ్బులు మొదలగునవి రాకుండా కూడా నివారించబడుతాయి.

పైన పేర్కొన్న విధంగా తల్లిపాలు కొనసాగించక పోవడం వలన కలిగే నష్టాలపై మనదేశంలో జరుపబడిన ఒక అంతర్జాతీయ అధ్యయనంలో ప్రతి సంవత్సరం నీళ్ల విరేచనాలు, నిమోనియా (శ్వాస కోశ జబ్బు)లతో సుమారు ఒక లక్ష మంది 5 సంవత్సరాలలోపు పిల్లలు మరణిస్తున్నారు. ప్రతి ఏటా **34.7** కోట్ల మంది పిల్లలు నీళ్ల విరేచనాలకు, **0.24** కోట్ల మంది పిల్లలు నిమోనియా జబ్బులకు, **40,382** మంది పిల్లలు స్థూలకాయానికి లోనవుతున్నారు. ఇదే క్రమంలో ప్రతి ఏటా సుమారు **7000** మంది తల్లులు రొమ్ము క్యాన్సర్, **1700** మంది తల్లులు అండాశయం క్యాన్సర్, **87,000** మంది తల్లులు చక్కెర జబ్బుల బారిన పడుతున్నారు. పైన వివవివరించిన జబ్బుల చికిత్సకు మన దేశంలో ప్రతి సంవత్సరం సుమారు రూ.**875.84** కోట్ల రూపాయలు ఖర్చు అవుతున్నది.

ఇంతటి అసమాన్య విలువలువున్న తల్లిపాలు ఇచ్చే తల్లుల సంఖ్య మనదేశంలో అంత ఆశాజనకంగా లేదు. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే **2019-21** ప్రకారం ప్రభుత్వ మరియు ప్రైవేటు ప్రసూతి ఆసుపత్రులు కలిపి సుమారు **90** శాతం కాన్పులు జరుగుతున్నాయి. కాని ఇందులో **41.8** శాతం తల్లులు మాత్రమే మొదటి గంటలో తల్లిపాలు ప్రారంభిస్తున్నారు. మొదటి ఆరు నెలల వయస్సు వరకు **63.7** శాతం తల్లులు తల్లిపాలు మాత్రమే ఇవ్వడం (జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే-4, **2015-16**లో **54.9%**) కొంత ప్రోత్సాహకరంగా ఉంది. కాని **45.9**శాతం పిల్లలకు మాత్రమే **6-8** నెలల వయస్సులో అదనపు ఆహారం ప్రారంభించడం జరుగుతోంది.

ప్రపంచ ఆరోగ్య సంస్థ, యూనిసెఫ్, కేంద్ర కుటుంబ ఆరోగ్య సంక్షేమ శాఖ సంస్థలు చెప్పిన విధంగా తల్లిపాలు ఇవ్వక పోవడం వలన మనదేశంలో ప్రతి సంవత్సరం జరుగుతున్న నష్టాలు.

నివారించగల పిల్లల మరణాలు
**1,00,000**

పిల్లలలో నీళ్ళ విరేచనాలు కేసులు
**34,791,524**

రొమ్ము క్యాన్సర్ జబ్బులతో తల్లులు
**7,976**

పిల్లలలో నిమోనియా కేసులు
**2,470,429**

అండాశయపు క్యాన్సర్ జబ్బుతో తల్లులు
**1,748**

పిల్లలలో స్థూలకాయం
**40,382**

మధుమేహ వ్యాధితో తల్లులు
**87,855**

అనారోగ్య చికిత్స ఖర్చు
**875.84** కోట్ల రూపాయలు


Source: https://www.aliveandthrive.org/en/country-stat/india

# తల్లిపాల సంస్కృతి ప్రోత్సాహానికి ప్రస్తుతం మనదేశంలో వున్న విధానాలు మరియు కార్యక్రమాలు

తల్లిపాల సంస్కృతి మరియు పిల్లల పోషణపద్ధతుల (Breastfeeding and Optimal IYCF Practices) ఆచరణతీరును 2005 సంవత్సరము నుండి "ప్రపంచ వ్యాప్త తల్లిపాల సంస్కృతి సరళి WBTI " 10 అంశాల (10 Indicators) తో పలు దేశాలలో సర్వే చేయబడుచున్నది. ఈ సర్వేలోని 10 అంశాలకు, ఒకొక్క అంశము అమలుకు 10 మార్కులు చొప్పున 10 అంశాలకు 100 మార్కులు కేటాయించి, అమలు తీరునుబట్టి ప్రక్కన కనపరచిన గ్రాపులో మాదిరిగా కలర్ కోడింగ్ (ఎఱుపు, పసుపు, నీలం, ఆకుపచ్చ) యివ్వడం జరుగుతున్నది. ఇప్పటి వరకు 98 దేశాలలో ఈ సర్వే నిర్వహించబడినది. 2018 సంవత్సరములో జరిగిన సర్వేలో మన దేశము 79వ స్థానములో వుంటూ అంశాల అమలులో 100కి 45 మార్కులతో వెనుకబడివున్నది.

చిత్రము 1: ప్రస్తుతం మన దేశములో తల్లిపాల ప్రోత్సాహక విధానాలు మరియు కార్యక్రమాల అమలు తీరు
(Status of Policies and Programmmes on Breastfeeding in India)

ఒక్కో అంశానికి 10 మార్కులకు గాను




మొత్తం స్కోరు (విధానాలు మరియు కార్యక్రమాలు) 45/100
Total Score (Policy and Programmes)

Source: WBTI/India Report 2018

## <u>ప్రసూతి రక్షణ</u>

### ప్రసూతి ప్రయోజన (సవరణలతో) చట్టం 2017

ఈ చట్టంలో అధికారికరంగంలో పనిచేస్తున్న మహిళలకు ప్రసూతి ప్రయోజనాల ప్రాధాన్యత ఉన్నది. యీ విషయం ప్రతి ఒక్కరికి తెలియపరచవలసి ఉన్నది. ఈ చట్టం యావత్ భారతదేశానికి వర్తిస్తుంది.

- యిందులో 26 వారాల పూర్తి జీతంతో కూడిన ప్రసూతి సెలవు లభిస్తుంది.
- గనులు, తోటపనులు, దుకాణాలు, సంస్థలు, కర్మాగారాలలో పనిచేస్తున్న మహిళలందరికి వర్తిస్తుంది.
- సంఘటిత మరియు అసంఘటిత రంగాలలో పనిచేయుచున్న మహిళలందరికి వర్తిస్తుంది.
- కాంట్రాక్ట్ ఉద్యోగినులకు కూడా వర్తిస్తుంది.
- కనీసం 50 మంది ఉద్యోగస్థులు పనిచేస్తున్న ప్రతి సంస్థలోను పిల్లల సంరక్షణకు క్రెష్ సౌకర్యం కల్పించవలసి వుంది
- యాజమాన్యం మరియు ఉద్యోగులు పరస్పర నిర్ణయంతో ప్రసూతి సెలవు తర్వాత నిర్ణీత కాలం ఇంటి నుంచి పనులు నిర్వహించే వెసులుబాటు ఉన్నది.

ఈ చట్ట ప్రకారం పైన వివరించిన సౌకర్యాలు కల్పించని సంస్థలపై చట్ట ఉల్లంఘనా చర్యలు కూడా తీసుకోబడుతుంది.




### ప్రధాన మంత్రి మాతృ వందన యోజన పథకం

ఈ పథకం అనధికార రంగంలో పనిచేస్తున్న మహిళలు మరియు సాధారణ గృహిణులకు వర్తిస్తుంది. తల్లి బిడ్డల ఆరోగ్యం మరియు పోషణ దృష్టిలో వుంచుకొని ఈ పథకంలో మొదటి 2 కాన్పుల వరకు 2 విడతలగా 5 వేలు రూపాయల నగదు వారి బ్యాంకు లేక పోస్టాఫీసు ఖాతాలో జమ చేయబడుతుంది. కొన్ని నిభంధనలను అనుసరించి ఈ సౌకర్యం అందించడం జరుగుతున్నది.

# సవాళ్లు

ప్రతి మహిళ ఏదో ఒక పనిలో నిమజ్ఞమవుతూ వుండడం మనం చూస్తున్నాము. వాస్తవానికి ఉద్యోగిని అయిన తల్లి తన బిడ్డ పుట్టినప్పటి నుండి రెండు సంవత్సరాల వరకు తల్లిపాలు కొనసాగించడం, చాలా కష్టతరంగా వుంటోంది.

- గర్భిణీ సమయం మరియు ప్రసవ సమయంలో తగిన సహకారం లేకపోవడం
- ప్రసూతి అర్హతలపై అవగాహన లేకపోవడం
- పాలపొడి పరిశ్రమల వారి ఆందోళనకు గురిచేసే విపరీత వ్యాపార ధోరణి ప్రకటనలు
- అధికారరంగంతో పోల్చుకుట్టైతే అనధికార రంగంలో పనిచేస్తున్న మహిళలకు తగినంత సహకారం లభించకపోవటం
- నిర్దేశించిన విధంగా పనిచేస్తున్న సంస్థలలో క్రెష్ సౌకర్యం లేకపోవడం
- ఆశించిన రీతిలో కుటుంబ సభ్యుల సహకారం లేకపోవడం.

## సాక్ష్యాలు



2016 వ సం॥ జూలై నెలలో నేను గర్భవతిని అయ్యానని తెలుసుకున్నపుడు పుట్టబోయే బిడ్డ సంరక్షణ గురించి నేను ఆలోచించటమే లేదని గ్రహించాను. అదే సమయంలో 2016 ఆగస్ట్ నెలలో ప్రసూతి బిల్లు రాజ్యసభలో మొదటిసారిగా ఆమోదించబడినది. ఈ బిల్లును చట్టంగా తీసుకురావాలనే సంకల్పంతో ఏ మాత్రం ఆలస్యం చేయకుండా ప్రభుత్వాన్ని కోరుతూ ఒక పిటిషన్ కార్యక్రమాన్ని ప్రారంభించాను. నేను పనిచేస్తున్న కంపేనీ తో సహా ఏ ఇతర కార్పొరేట్ కంపెనీలు 6 నెలల వేతనంతో కూడిన ప్రసూతి సెలవును ఇవ్వవని గ్రహించి ఈ కార్యక్రమాన్ని చేస్తూ వచ్చాను. ఈ పిటీషన్ కార్యక్రమం అంత సులభంగా జరగలేదు ప్రసవానంతరం తల్లి ఆరోగ్యంగా కోలుకోవటానికి మరియు పుట్టిన బిడ్డ సంరక్షణకు కొంత సమయం కావాలనే విషయం పై ఇప్పటికీ చాలా మందికి అవగాహన లేదు. కొన్ని నెలల పోరాటం తర్వాత ఈ ప్రసూతి బిల్లు చట్టంగా రూపొందించబడింది. ఈ ప్రసూతి ప్రయోజన చట్టం ద్వారా అందరిలాగా నేను కూడా నా బిడ్డకు 5 సం॥ ల వయస్సు వరకు తల్లిపాలు ఇవ్వగలిగాను. 6 నెలల ప్రసూతి సెలవు లేనట్లయితే ఇది సాధ్యం అయ్యేది కాదు. మహిళ జీవితంలో మాతృత్వం అన్నది ఒక అందమైన ఘట్టం. ఈ ఘట్టం ఎన్నో సవాళ్ళతో కూడుకున్నది. దీనికి ఒత్తిడి లేని పూర్తి వేతనంతో కూడిన 6 నెలల మాతృత్వ సెలవు తోడైతే తల్లి, బిడ్డలకు ఒక ఆరోగ్యకరమైన జీవితం ప్రారంభం అవుతుంది

జిన్సీ వర్గీస్, 36 సం॥, ముంబై



డా॥ అంకితా గుప్త, న్యూ ఢిల్లీ

ఉద్యోగం చేస్తున్న తల్లులకు మాతృత్వం ఒక సవాలుతో కూడిన పని. 2021 అక్టోబరు నెలలో నేను ఇందిరాగాంధీ నేషనల్ ఓపెన్‌యూనివర్సిటి, దిల్లీ లో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా చేరాను. 2021 డిసెంబరు లో ఒక ఆడ శిశువుకు తల్లి నయ్యాను. 2021 డిసెంబరు నుండి 2022 జూన్ నెల వరకూ ప్రసూతి సెలవుల పై వెళ్ళాను. అటు పిమ్మట 2022 జూన్ నెలలో ఉద్యోగం లో చేరాను. కొత్తగా ఉద్యోగం లో చేరటం వలన నేను ఆర్జిత సెలవు, చైల్డ్ కేర్ సెలవు మొదలగు ఏ ఇతర సెలవులు తీసుకోలేక పోయాను. మరియు నేను పనిచేస్తున్న సంస్థకు దగ్గరలో ఏ చైల్డ్‌కేర్ సెంటర్లు కూడా లేవు. దీని వలన నా 6 నెలల బిడ్డను ఇంటిలోనే వదిలి ఉద్యోగానికి రావలసి వచ్చేది. 6 నెలల ప్రసూతి సెలవు సౌలభ్యం కల్పించిన ప్రభుత్వానికి కృతజ్ఞత తెలుపుతూ ఈ 6 నెలల ప్రసూతి సెలవు బిడ్డకు 10 నెలల వయస్సు వచ్చే వరకు పొడిగించి మరియు పనిచేసే సంస్థలలో పనివేళల్లో కొంత సమయానుకూలం కల్పించట్టైతే తల్లిబిడ్డ ఆరోగ్యానికి దోహదపడుతుంది.

# ఇతర పాలసీల నిబంధనలు

## శిశు ఆహారం చట్టం 1992, సవరణలతో 2003 నుండి

(తల్లిపాల ప్రత్యామ్నాయాలు, పాల బాటిళ్ళు మరియు శిశు ఆహారముల ఉత్పత్తి, పంపిణీ మరియు సరఫరా క్రమబద్దీకరణ చట్టం)



ఈ చట్ట ప్రకారం పరిశ్రమల వారు -

రెండు సంవత్సరాలలోపు పిల్లలకు ఏ ఇతర ఆహార పదార్థాలు మరియు పాల బాటిళ్ల ప్రోత్సాహక ప్రకటనలు, ఆహార ఉత్పత్తుల పై తల్లిబిడ్డల బొమ్మలు / గ్రాఫిక్ బొమ్మలు ముద్రించటం, ఆరోగ్య కార్యకర్తలు మరియు వారి సంఘాలకు ఆర్థిక సహకారం అందించటం తల్లిదండ్రులకు బహుమతులు ఇవ్వటం నిషేదం

## జాతీయ ఆహార భద్రతా చట్టం 2013



ఈ చట్టప్రకారం మహిళలకు

- గర్భిణీ దశ నుంచి ప్రసవించిన ఆరు నెలల వరకు ఒక పూట బలవర్థకమైన భోజన సౌకర్యం లభిస్తుంది
- కొన్ని నిబంధనల అనుసారం ప్రసూతి ప్రయోజనంగా రూ.6 వేల నగదు విడతల వారీగా అందించబడుతుంది
- ఆరు నెలల నుండి ఆరు సంవత్సరాల వయస్సు వరకూ పిల్లలకు ఒక పూట అవసువైన బలవర్థకమైన ఆహార సౌకర్యం లభిస్తుంది
- పుట్టినప్పటి నుండి ఆరు నెలల వయస్సు వరకు పిల్లలకు తల్లిపాలు ప్రోత్సాహించబడుతుంది

<u>తల్లిపాలు ప్రోత్సాహం మరియు రెండు సంవత్సరాల లోపు పిల్లల పోషణా పద్ధతులను భారత ప్రభుత్వం ఎప్పటికప్పుడు కొత్త మార్గదర్శకాలతో ముందుకు తీసుకెలుతూ ఉన్నది.</u>

- **2006**వ సంవత్సరంలో జాతీయ చిన్నపిల్లల పోషణా విధానం తీసుకురావడం జరిగింది.
- **2013** సంవత్సరంలో పై విదానాన్ని బలపరుస్తూ మార్గదర్శకాలు తీసుకు రాబడినవి.
- **2016** సంవత్సరంలో ప్రసూతి ఆసుపత్రులలో తల్లిపాల ప్రోత్సాహానికి “మా” అనే ఒక ప్రత్యేక పథకం తీసుకురాబడినది.
- **2017**లో తల్లిపాల బ్యాంకు నిర్వహణ మార్గదర్శకాలు తీసుకురాబడినది.





# కార్యాచరణపద్ధతులు

* మాతా శిశు ఆసుపత్రులలోని వైద్య సిబ్బంది మరియు నర్సింగ్ సిబ్బందికి తల్లి తన బిడ్డకు తల్లిపాలు అందించే మెలుకువలపై శిక్షణ ఇవ్వడం
* 2016 "మా" కార్యాక్రమాన్ని ప్రభుత్వ మాతా శిశు ఆసుపత్రులలో పటిష్ఠంగా అమలుపరుస్తూ ఈ కార్యక్రమాన్ని ప్రైవేట్ ప్రసూతి ఆసుపత్రులలో కూడా అమలు అయ్యేలా చూడడం.
* ప్రతి ప్రసూతి కేంద్రంలోను తల్లిపాలు సూచికలను పర్యవేక్షించడం
* వైద్య విధ్యార్థులు, నర్సింగ్ విద్యార్థుల పాఠ్యాంశాలలో తల్లిపాలకు ప్రాధాన్యత ఇవ్వడం
* ప్రపంచ ఆరోగ్య సంస్థ వారి 10సూచనల తల్లిపాల ప్రోత్సాహం అనుసారం బిపిఎన్ఐ సంస్థ వారు భారతదేశంలోని ప్రైవేటు ఆసుపత్రుల అసోషియేషన్‌తో (AHPI) కలిసి రూపొందించిన "తల్లిపాల మైత్రి ఆసుపత్రుల పథకం" గుర్తింపు అన్ని మాతా శిశు కేంద్రాలకు తీసుకు రావడం
* ప్రసూతి ప్రయోజన చట్టంలోని సౌకర్యాలు తెలియపరచడం
* అన్ని సంస్థలు మరియు కార్యాలయాలు శిశుమైత్రి అంశాలు పాటించేలా చేయటం
* శిశు ఆహార చట్టం పటిష్ఠ అమలుకు కృషి చేయడం

Download resources from https://www.bpni.org/world-breastfeeding-week-2023/



Share/post testimonies and experience of availing maternity entitlements at your workplace in India on social media tagging **@bpniindia** on twitter with a ***#EnablingBreastfeeding***

Report your activities during the WBW 2023 to BPNI to become eligible for the World Breastfeeding Week Awards and for wider dissemination of your work.
Send your WBW celebration reports to us at ***bpni.india2022@gmail.com***





***References***

1. The Infant Milk Substitutes, Feeding Bottles and Infant Foods (Regulation of Production, Supply and Distribution) Act, 1992 and Amendment Act 2003. https://www.indiacode.nic.in/handle/123456789/1958?sam_handle=123456789/1362
2. The Maternity Benefit (Amendment) Act, 2017 https://labour.gov.in/sites/default/files/maternity_benefit_amendment_act2017_.pdf
3. Maternity Benefits, Ministry of Labour & Employment. https://www.esic.gov.in/maternity-benefits
4. Press Note on Periodic Labour Force Survey (PLFS) Annual Report [July 2021 – June 2022]. https://www.mospi.gov.in/sites/default/files/press_release/Press_note_AR_PLFS_2021_22_24022023.pdf
5. BPNI World Breastfeeding Week Action Folder 2015. http://www.old.bpni.org/WBW/2015/action-folder-WBW2015-english.pdf
6. National Food Security Act, 2013. https://nfsa.gov.in/portal/nfsa-act
7. Jean Dreze, Reetika Khera, Anmol Somanchi (2021). Maternity Entitlements in India: Women's Rights Derailed. https://osf.io/preprints/socarxiv/v5mc6/download
8. Pradhan Mantri Matru Vandana Yojna (PMMVY). https://pmmvy.nic.in/



bpni
putting child nutrition at the forefront of social change

IBFAN
defending breastfeeding

**Breastfeeding Promotion Network of India (BPNI)**

Address: BP-33, Pitampura, Delhi 110 034. Tel: +91-11- 42683059

bpni@bpni.org
http://www.bpni.org
@bpniindia
@bpni.org
https://www.youtube.com/user/bpniindia
idecide4me


### ABOUT BPNI

The Breastfeeding Promotion Network of India (BPNI) is a 31 years old registered, independent, non-profit, national organisation that works towards protecting, promoting and supporting breastfeeding and appropriate complementary feeding of infants and young children. BPNI works through policy analysis, advocacy, social mobilization, information sharing, education, research, training and monitoring the company compliance with the IMS Act. BPNI serves as the global secretariat for World Breastfeeding Trends Initiative (WBTi) programme, that analyses policy & programmes and galvanises action at country level in different regions of the world. BPNI is part of the International Baby Food Action Network (IBFAN)

### BPNI's ETHICAL POLICY

BPNI does not accept funds or any support from the companies manufacturing baby foods, feeding bottles or infant feeding related equipments. BPNI does not associate with organizations having conflicts of Interest. BPNI request everyone to follow this ethical stance while celebrating World Breastfeeding Week.


Written and edited by: Nupur Bidla
Reviewed by : Dr. Arun Gupta
Designed by : Amit Dahiya

**WBW 2023 Telugu Action Folder**
**Resource: BPNI's WBW 2023 English Action Folder**
*Telugu Translation by* KK
**Dr. K. Kesavulu**
*Central Co-ordination Committee Member - BPNI*
*President - IAP Sri Sathya Sai District Branch,*
*Civil Surgeon Paediatrician (Retd.)*
*Former Medical Superintendent, Govt. District Hospital,*
*HINDUPUR-515 201. A.P. e-mail: doctorkesavulu@gmail.com*